# 2 వేల వర్సిటీ అధ్యాపక పోస్టుల భర్తీ

**బాలాజీచెరువు (కాకినాడ సిటీ):** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వర్సిటీల్లో 2 వేల అధ్యాపక పోస్టుల భర్తీకి సీఎం జగన్ ఆమోదం తెలిపారని, ప్రక్రియ అమలుకు సన్నాహాలు చేస్తున్నామని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.హేమచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం జేఎన్‌టీయూకేను సందర్శించిన ఆయన మాట్లాడారు. మరో 1,300 పోస్టుల భర్తీకీ.. సిద్ధంగా ఉన్నారని, సిఫారసులకు తావు లేకుండా పారదర్శకంగా భర్తీ చేయాలని సూచించారని చెప్పారు. ప్రైవేటు వర్సిటీలో రూ.10 లక్షలకు పైగా ప్యాకేజీలతో ఉద్యోగాలు సాధిస్తుంటే.. ప్రభుత్వ వర్సిటీల్లో రూ.నాలుగైదు లక్షల ప్యాకేజీతోనే ఉద్యోగాలకు రావడానికి గల కారణాలు విశ్లేషించి చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారన్నారు.